మహబూబ్‌నగర్ అర్బన్ : రైల్వే స్టేషన్ చౌరస్తాలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు

భూత్పూర్ చౌరస్తాలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాలానగర్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలు


ఊట్కూర్ : అవుసలోనిపల్లిలో బీఆర్ఎస్ నాయకుల సంబురాలు

జడ్చర్లటౌన్ : ఎంఈవో కార్యాలయ ప్రాంతంలో మొక్కనాటిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

ఉద్యమనేత కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

- జిల్లావ్యాప్తంగా వేడుకలు
- హాజరైన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- కేక్ కట్ చేసి సంబురాలు చేసిన బీఆర్ఎస్ శ్రేణులు
- మొక్కలు నాటిన నాయకులు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- రోగులకు పండ్లు, పేదలకు దుప్పట్లు పంపిణీ

మహబూబ్‌నగర్ అర్బన్ : ఆశ్రమంలో చిన్నారులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

మరికల్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 17 : భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం జడ్చర్లలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి స్థానిక ఎంఈవో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. అలాగే భవిత కేంద్రంలో దివ్యాంగులకు పండ్లు, స్వీట్లు అందజేశారు. సత్యేశ్వర ఆశ్రమంలో మానసిక దివ్యాంగులకు అన్నదానం చేశారు. అదేవిధంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత స్థానిక తెలంగాణ బొటానికల్ గార్డెన్‌లో మొక్కలు నాటి నీళ్లుపోశారు. అనంతరం వందపడకల సర్కారు దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్య క్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు యాదయ్య, మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మురళి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణీల్‌చందర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్‌లో..

మహబూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 17 : జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ చౌరస్తాలో ఆటో యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ ఉద్యమనేత, బీఆర్ఎస్ పార్టీ రథసారతి కేసీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అక్కడే మొక్కలు నాటారు. అనంతరం ఎను గొండలో అనాథ ఆశ్రమంలో బీఆర్ఎస్ నాయకులు విద్యార్థులతో కలిసి కేక్‌కట్ చేసి, పాలు, పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని ఆల్ మదీన కళాశాల లో సోమవారం తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయా సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, శ్రీకాంత్‌గౌడ్, పట్టణాధ్యక్షుడు శివరాజ్, నాయకులు, ఆటో యూనియన్ నాయకులు, కళాశాల సొసైటీ కార్యదర్శి ఇంతియాజ్ ఇసాక్, ప్రిన్సిపాల్ షబ్బీర్ భాష, షేక్‌దాదర్‌ఖాన్, సురేశ్, సలీం ఉన్నారు.

పాలమూరు యూనివర్సిటీలో..

మహబూబ్‌నగర్‌మున్సిపాలిటీ, ఫిబ్రవరి 17 : తెలంగాణ ఉద్యమ నాయకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం పాలమూరు యూనివర్సిటీలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వర్సిటీ ఆవరణలో మొక్కలు నాటారు. కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా పీయూ పీజీ కళాశాల ఎదుట కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ పీయూ కన్వీనర్ భర త్‌బాబు, తిరుమలేశ్‌నాయుడు, మహేంద్ర, మదన్, మమత, చంద్రకళ, తిరుమల్, శిరీష, మనీసా, కావ్య ఉన్నారు.

భూత్పూర్ మండలంలో..

భూత్పూర్, ఫిబ్రవరి 17 : తెలంగాణ ఉద్యమ సారథి, తెలంగాణ రాష్ట్ర సాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కారణజన్ముడని సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి అన్నారు. సోమవారం మాజీ సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే మండలంలోని తాటికొండ, వెల్కిచర్ల గ్రామాల్లో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నారాయణగౌడ్, మురళీధర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, గోప్లాపూర్ సత్యనారాయణ, సురేశ్‌గౌడ్, రామునాయక్, ఆంజనేయులు, శంకర్, రాములు, శ్రీనివాస్‌గౌడ్, దేవరాజ్, శ్రీను, మహేశ్, నర్సింహ, శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్య, గౌస్, పర్వతాలు పాల్గొన్నారు.

బాలానగర్ మండలంలో..

బాలానగర్, ఫిబ్రవరి 17 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం బీఆర్ఎస్ బాలానగర్ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. పెద్దాయపల్లి స్టేజీ సమీపంలో ఏర్పాటు చేసిన శిబిరంలో కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో మాజీ జీసీసీ చైర్మన్ వాల్యానాయక్, మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, లక్ష్మణ్‌నాయక్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటాచారి, గోపాల్‌రెడ్డి, జగన్ నాయక్, లింగూనాయక్, ప్రకాశ్, నాగేందర్ నాయక్, మహీపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.

నవాబ్‌పేట మండలంలో..

నవాబ్‌పేట, ఫిబ్రవరి 17 : నవాబ్‌పేట మండలంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండు కూడలిలో ఏర్పాటు చేసిన శిబిరంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు ఆ ధ్వర్యంలో భారీ కేక్‌కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు అనంతయ్య, శ్రీనయ్య, నాయకులు లక్ష్మయ్య, చెన్నయ్య, ప్రతాప్, గోపాల్, శ్రీను, గోపాల్‌గౌడ్, కృష్ణాగౌడ్ పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో..

ఊట్కూర్, ఫిబ్రవరి 17 : బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంతో పాటు అవుసలోనిపల్లి, తిప్రాస్‌పల్లి, పులిమామిడి, బిజ్వారం గ్రామాల్లో బీఆర్ఎస్ నేతలు ఘనంగా జరుపుకొన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ పద్మ, భీమమ్మ, పట్ట ణాధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, శివారెడ్డి, తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

మిడ్జిల్‌లో..

మిడ్జిల్, ఫిబ్రవరి 17 : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుదర్శన్, బీఆర్ఎస్ నాయకులు సుధాబాల్‌రెడ్డి, జంగిరెడ్డి, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నారాయణరెడ్డి, శ్రీనివాసులు, వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు.

కౌకుంట్లలో..

దేవరకద్రరూరల్(కౌకుంట్ల), ఫిబ్రవరి 17 : తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా చిన్న చింతకుంట, కౌకుంట్ల మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

నారాయణపేటలో..

నారాయణపేట, ఫిబ్రవరి 17 : తెలంగాణ రాష్ట్రం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు విజయ్‌పాగర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేశారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. అలాగే దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, మాజీ కౌన్సిలర్ గురులింగప్ప, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ జగదీశ్, నాయకులు సుదర్శన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, దేవరాజ్, వెంకట్రాములు, లక్ష్మణ్, భగవంతు పాల్గొన్నారు.

మూసాపేటలో..

మూసాపేట, ఫిబ్రవరి 17 : మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో తెలంగాణ ఉద్యమ ప్రధాత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబురాలు చేసుకొన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహయాదవ్, నాయకులు శ్రీహరి, రవీందర్‌గౌడ్, శివరాములు, కేపీ లక్ష్మీనర్సింహ పాల్గొన్నారు.

మక్తల్‌లో..

మక్తల్, ఫిబ్రవరి 17 : భారత రాష్ట్ర సమితి అధినేత కల్వ కుంట్ల చంద్రశేఖర రావు పుట్టిన రోజును పురస్కరించుకొని బీఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో మక్తల్‌లోని పడమటి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే పట్టణంలో పట్టణాధ్యక్షుడు చిన్నహన్మంతు ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, నాయకులు ఆశిరెడ్డి, అన్వర్, రాములు, హుస్సేన్, నర్సింహారెడ్డి, శంకర్, గోవర్ధన్‌రెడ్డి, వెంక ట్ఠేశ్వరరెడ్డి, అజ్గర్ అలీ, మనన్, మహమూద్ పాల్గొన్నారు.

హన్వాడలో..

హన్వాడ, ఫిబ్రవరి 17 : తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సోమవారం హన్వాడ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్య క్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మయ్య, నాయకులు చెన్నయ్య, బసిరెడ్డి, శ్రీనివాసులు, మాధవులు, బాలకృష్ణయ్య పాల్గొన్నారు.

మహమ్మాదాబాద్‌లో..

మహమ్మాదాబాద్, ఫిబ్రవరి 17 : తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సోమవారం బీఆర్ఎస్ నాయకులు మహమ్మాదాబాద్ మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మండలాధ్యక్షుడు భిక్షపతి, నాయకులు గీతాపాండు నాయక్, వెంకట్‌రాంరెడ్డి, నీలేశ్‌నాయక్, బాలాజీ ఉన్నారు.

మద్దూరు మండలంలో..

మద్దూర్, ఫిబ్రవరి 17: మద్దూర్, కొత్తపల్లి మండలాల్లో సోమవారం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి దవాఖానల్లో పండ్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో మొక్కలను నాటారు. కొత్తపల్లిలో కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు. పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సలీం, గోపాల్, వీరారెడ్డి, బాస్కర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

ధన్వాడ మండలంలో..

ధన్వాడ, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు బస్‌స్టాండ్ వద్ద కేసీఆర్ జన్మదిన కేక్ కట్ చేశారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు వాహిద్, మురళీధర్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, సుధీర్‌కుమార్‌రావు, శ్రీనివాసులు, శాంతికుమార్, గౌని శ్రీనివాసులు, నాసర్, వెంకట్‌రాములు, శివారెడ్డి, మల్లే శ్‌గౌడ్ పాల్గొన్నారు.

దామరగిద్ద మండలంలో..

దామరగిద్ద, ఫిబ్రవరి 17: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ జన్మదినాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈదేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మిఠాయిలు పంచారు. అనంతరం దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ భీమయ్యగౌడ్, మాజీ ఎంపీపీ బక్క నర్సప్ప, నాయకులు చంద్రకాంత్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుభాశ్, పాల్గొన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, ఫిబ్రవరి 17 : కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకొని సోమవారం నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జన్మదిన వేడుకలు జరు పుకొన్నారు. కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు శ్రీకాం త్‌యాదవ్, పట్ట ణాధ్యక్షుడు బాలరాజు, మూడా మాజీ డైరెక్టర్ రాజు, నాయకులు చాల్మారెడ్డి, పాల్గొన్నారు.

మరికల్ మండలంలో..

మరికల్, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలోని చౌర స్తాలో కేక్ కట్ చేసి, ప్రభుత్వ దవాఖానలో పండ్లు పంపిణీ చేసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్‌పర్సన్ సురేఖారెడ్డి, మాజీ వైస ఎంపీపీ రవికుమార్, నాయకులు చంద్రశేఖర్, తిరుపతయ్య, శ్రీనివాసులు, మతీన్, కృష్ణారెడ్డి, హన్మిరెడ్డి, నర్సింహులు, రాజరెడ్డి, రామస్వామి, మల్లేశ్, విష్ణుకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్దూర్‌లో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరకద్ర రూరల్ : చింతకుంటలో కేసీఆర్ జన్మదిన వేడుకలు జరుపుకొంటున్న నాయకులు

మహబూబ్‌నగర్ అర్బన్ : ఆల్ మదీన కళాశాలలో మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్

నారాయణపేట : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మూసాపేట : కేజీబీవీ పాఠశాలలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మక్తల్ : కేక్‌కట్ చేస్తున్న నాయకులు

మహమ్మాదాబాద్ : కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హన్వాడ : కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మిడ్జిల్ : కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ : కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

దేవరకద్ర : రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

ధన్వాడలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే ఆల పరామర్శ

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట)/భూత్పూర్, ఫిబ్రవరి 17 : చిన్నచింతకుంట మండలం ఫర్దీపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు స్వామి తల్లి నారాయణమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఫర్దీపూర్ గ్రామానికి చేరుకొని మృతురాలి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అలాగే భూత్పూర్ మండలంలోని కొత్తూర్ మాజీ సర్పంచ్ యాదయ్య తండ్రి చిన్న వెంకటయ్య ఆకస్మికంగా ఆదివారం రాత్రి మృతి చెందాడు. సోమవారం విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కొత్తూర్‌కు వచ్చి మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం యాదయ్యను ఓదార్చారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు నారాయణగౌడ్, మురళీధర్‌గౌడ్, నరే శ్‌గౌడ్, నర్సింహ, లక్ష్మయ్య, శంకర్‌నాయక్ ఉన్నారు.

నరేశ్ మృతి పార్టీకి తీరనిలోటు

- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హన్వాడ, ఫిబ్రవరి 17 : హన్వాడ మండలం పూజారితండాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు నరేశ్‌నాయక్ మృతి పార్టీకి తీరనిలోటని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానలో గుండెపోటు సమస్యతో చికిత్స పొందుతూ నరేశ్‌నాయక్ సోమవారం తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నరేశ్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కుటుంబానికి సానుభూతి తెలుపుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Ghouse Pasha S/o Mohammed Azmathullah, aged 38 years, Occ: Business, R/o H.No.31-76/1, Gorishankar Colony, Badepally Village, Jadcherla Mandal, Mahabubnagar Dist.,- **Applicant / Borrower / Joint Property holder,** Smt. Habeebunnisa Begum W/o Mohammed Azmathullah, aged 62 years, Occ: house hold R/o H.No.31-76/1, Gorishankar Colony, Badepally Village, Jadcherla Mandal, Mahabubnagar Dist., **- Co Applicant / Joint Property holder consenting party,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇడ్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇడ్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని. ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షం లో ఇడ్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

All that the part & parcel of residential house plot bearing No.10, an extent of 150 Sq.yards, in Sy.No.172/Ye, situated within the limits of Badepally Village, Jadcherla Mandal, Mahabubnagar Dist., **bounded by: East:** 30 ft. road, **West:** Land of others, **North:**Plot No.9, **South:** Plot No.11

K. CHANDRA MOULI, B.Com., LLB, Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

HDFC BANK We understand your world **HDFC బ్యాంక్ లిమిటెడ్**

డిమాండ్ నోటీస్

హెడ్ ఆఫీస్: HDFC బ్యాంక్ హౌస్, సేనాపతి బపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి, మహారాష్ట్ర-400 013.
రీజినల్ ఆఫీస్: HDFC బ్యాంక్ లిమిటెడ్, డిపార్ట్‌మెంట్ ఫర్ స్పెషల్ ఆపరేషన్స్, బ్యాంక్ హౌస్, ఇ.నెం. 6-3-246 మరియు 6-3-244/A, 3వ అంతస్తు, రోక్సానా పల్లాడియం, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500 034.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదువబడే SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్

HDFC బ్యాంక్ లిమిటెడ్ నుండి వారు పొందిన రుణ సదుపాయం/లు తిరిగి చెల్లించుటలో విఫలమైన మరియు వారి రుణ ఖాతా 18-06-2024న నిరర్థక ఆస్తి (NPA)గా వర్గీకరించబడిన దిగువ తెలిపిన రుణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు తనఖాదారులకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద HDFC బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారియగు దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ, చివరిగా తెలిసిన వారి చిరునామాలకు (సదరు నోటీసు) 01-02-2025న సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద అధీకృత అధికారి డిమాండ్ నోటీసులు జారీ చేశారు. కానీ, వాటిలో కొన్ని అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువలన, వారికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా దిగువ తెలిపిన రుణగ్రహీత(లు), హామీదారు(లు) & తనఖాదారులకు తెలియజేయడమైనది.

రుణగ్రహీత/హామీదారు పేరు & చిరునామా/రుణ ఖాతా నెంబర్	డిమాండ్ నోటీసు తేదీ & NPA తేదీతో మొత్తం
1. **మెసర్స్ KSM కమోడిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత)**, గతంలో మెసర్స్ KSM కమోడిటీస్ లిమిటెడ్, గతంలో మెసర్స్ KSM ఇన్‌ఫోటెక్ లిమిటెడ్, నమోదిత కార్యాలయం: ఇ.నెం.298, లక్ష్మీ నిలయం, లాల్‌బజార్, సికింద్రాబాద్, తెలంగాణ-500004, ఫోన్ నెం.: 9030985039, ఇమెయిల్ ఐడి: k.sravanth@gmail.com. మరియు **మెసర్స్ KSM కమోడిటీస్ ప్రైవేట్ లిమిటెడ్**, గతంలో మెసర్స్ KSM కమోడిటీస్ లిమిటెడ్, గతంలో మెసర్స్ KSM ఇన్‌ఫోటెక్ లిమిటెడ్, ఇ.నెం.8-3-224/8/10-1, ప్లాట్ నెం.ఇ-69, మధురానగర్, 3వ అంతస్తు, వెల్లంకి ఫుడ్స్ రోడ్, మధురానగర్, సర్కిల్-21, హైదరాబాద్, తెలంగాణ-500038, ఫోన్ నెం.: 9030985039, ఇమెయిల్ ఐడి: ksminfotek@gmail.com.	**డిమాండ్ నోటీసు తేది: 01-02-2025,** డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం **రూ. 3,31,81,638.47 (మూడు కోట్ల ముప్పై ఒక్క లక్షల ఎనభై ఒక్క వేల ఆరు వందల ముప్పై, ఎనిమిది రూపాయల నలభై ఏడు పైసలు మాత్రమే)** మరియు **01-02-2025** నుండి అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥ NPA తేది: **18-06-2024.**
2. **శ్రీ శ్రవంత్ కుమ్మిత (గ్యారంటార్), తండ్రి శ్రీ వీర వెంకట సుబ్బ శివ క్రిష్ణ మూర్తి కుమ్మిత**, ప్లాట్ నెం.జి1, ప్లాట్ నెం.సి89, ఇ.నెం.8-3-224, వోర టవర్స్, యూసుఫ్‌గూడ రోడ్, రిలయన్స్ ఫ్రెష్ ఎదురుగా, అమీర్‌పేట్, సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500038. ఫోన్ నెం.9030985039.	
3. **శ్రీ స్వరూప్ కుమ్మిత (గ్యారంటార్), తండ్రి శ్రీ వీర వెంకట సుబ్బ శివ క్రిష్ణ మూర్తి కుమ్మిత**, ప్లాట్ నెం.జి1, ప్లాట్ నెం.సి89, ఇ.నెం.8-3-224, వోర టవర్స్, యూసుఫ్‌గూడ రోడ్, రిలయన్స్ ఫ్రెష్ ఎదురుగా, అమీర్‌పేట్, సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500038. ఫోన్ నెం.8247826784.	
4. **శ్రీమతి సరస్వతి కుమ్మిత (గ్యారంటార్), C/o K.V.V.S.S క్రిష్ణ మూర్తి**, ప్లాట్ నెం.జి1, ప్లాట్ నెం.సి89, ఇ.నెం.8-3-224, వోర టవర్స్, యూసుఫ్‌గూడ రోడ్, రిలయన్స్ ఫ్రెష్ ఎదురుగా, అమీర్‌పేట్, సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500038. ఫోన్ నెం.9